నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
25 సెప్టెంబర్ 2024
పేజీలు 8

02.

**స్కై వాటర్**

గాలి, సూర్యరశ్మి నుంచి క్యాన్డ్ డ్రింకింగ్ వాటర్‌ను తయారు చేయనున్నట్లు అమెరికాకు చెందిన ఓ కంపెనీ జూలై 5న వెల్లడించింది. స్కై వాటర్‌గా పిలిచే ఈ నీటి తయారీకి సూర్యకాంతితో పని చేసే హైడ్రోప్యానెళ్లను వినియోగించనున్నట్లు పేర్కొంది. ఒక్కో ప్యానెల్ రోజుకు మూడు లీటర్ల స్వచ్ఛమైన తాగునీటిని ఉత్పత్తి చేస్తుందని వెల్లడించింది. త్వరలోనే ఈ నీటిని మార్కెట్లోకి విడుదల చేయనున్నట్లు తెలిపింది. దీనివల్ల తాగునీటి సంక్షోభం నుంచి మానవాళిని రక్షించవచ్చని పేర్కొంది.

# జీడీపీ కంటే జనాభా వేగంగా పెరిగితే తలసరి ఆదాయం?




గ్రూప్స్ ప్రత్యేకం

**ఎకానమీ**

1. **సహకార సమాఖ్యలో భాగంగా నీతి ఆయోగ్ ఏర్పరచిన ముఖ్యమంత్రుల ఉప సంఘాల్లో కింది వాటిలో ఏ అంశంపై ముఖ్యమంత్రుల ఉప సంఘం ఏర్పాటు చేయలేదు?**
   1) కేంద్ర ప్రాయోజిత పథకాలు
   2) వృత్తి నైపుణ్య వృద్ధి
   3) స్వచ్ఛ భారత్
   4) డిజిటల్ చెల్లింపులు
2. **నీతి ఆయోగ్ సంస్థాగత ఫ్రేమ్‌వర్క్‌కు సంబంధించి కింది వాటిలో సరికాని జత?**
   1) చైర్‌పర్సన్- భారత ప్రధాన మంత్రి
   2) పార్ట్‌టైమ్ సభ్యులు- గరిష్టంగా ఇద్దరు
   3) ఎక్స్ అఫీషియో సభ్యులు- గరిష్టంగా నలుగురు
   4) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్- మూడేళ్ల కాలానికి రాష్ట్రపతి ద్వారా నియమితులవుతారు
3. **నీతి ఆయోగ్‌కు సంబంధించి కింది వివరణల్లో సరైనవి ఏవి?**
   ఎ. ప్రణాళిక సంఘం స్థానంలో భారత ప్రభుత్వం నీతి ఆయోగ్‌ను స్థాపించింది
   బి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి ప్రక్రియలో కీలకమైన, దిశాత్మకమైన, శాస్త్రీయమైన, సాంకేతికమైన ఉత్పాదితాలను అందిస్తుంది
   సి. సహకారం (కొలాబరేషన్) ద్వారా పరిజ్ఞానాన్ని, నవకల్పనను, ఎంటర్‌ప్రెన్యూర్ మద్దతును అందిస్తుంది
   డి. నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా అరవింద్ పనగారియా ఉన్నారు
   1) ఎ, బి, సి 2) బి, సి, డి
   3) ఎ, బి 4) ఎ, డి
4. **కింది వాటిలో నీతి ఆయోగ్ లక్ష్యాలు ఏవి?**
   ఎ. జాతీయాభివృద్ధి ప్రాధాన్యతల భాగస్వామ్య విజన్‌ను రూపొందించడం
   బి. సహకారాత్మక సమాఖ్యత్వాన్ని నిరుత్సాహపరచడం
   సి. గ్రామీణ స్థాయిలో క్రెడిబుల్ ప్రణాళికలను రూపొందించే అభివృద్ధి యంత్రాంగాన్ని అభివృద్ధిపరచడం
   డి. అంతర రంగాలు, అంతర శాఖల సమస్యల పరిష్కారానికి ఒక వేదికను అందించడం
   1) ఎ, సి, డి 2) ఎ, బి, సి, డి
   3) బి, డి 4) ఎ, బి
5. **నీతి ఆయోగ్ కింది వాటిలో దేన్ని చేయదు?**
   1) అభివృద్ధి ప్రక్రియలో సమాన భాగస్వాములుగా రాష్ట్రాలకు మరింత సాధికారక పాత్ర
   2) ప్రభుత్వంలోని అన్ని స్థాయిల్లో వ్యూహాత్మక నైపుణ్యాన్ని, విషయ పరిజ్ఞానాన్ని అందించే మేధో బృంద పాత్ర
   3) సర్వతోముఖి ధోరణితో అభివృద్ధి ప్రక్రియకు తోడ్పడే సరైన వాతావరణం కల్పించడంలో ప్రేరక పాత్ర
   4) అవసరం ఉన్న రాష్ట్రాలకు వనరులను కేటాయించడం
6. **ప్రణాళికా సంఘం స్థానంలో నీతి ఆయోగ్‌ను ఏర్పాటు చేయడానికి సంబంధించి కింది అంశాల్లో వర్తించనిది ఏది?**
   1) ప్రణాళికా సంఘం దాని పనితీరులో రాజకీయ జోక్యాన్ని అరికట్టలేకపోయింది
   2) విధాన నిర్ణయాల్లో నీతి ఆయోగ్ రాష్ట్ర ప్రభుత్వాలను విశ్వాసంలోకి తీసుకోవాలని భావిస్తున్నారు
   3) ప్రపంచ వాణిజ్య సంస్థ సవాళ్లను పరిష్కరించడానికి/ ఎదుర్కోవడానికి ప్రణాళికా సంఘానికి అవసరమైన సాధనాలు లేవు
   4) ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పని చేసి దాని మేధోమదనం (థింక్‌ట్యాంక్)గా సేవ చేయడానికి ఉద్దేశించింది
7. **కింది వాటిని జతపర్చండి.**

| గ్రంథం | రచయిత |
|---|---|
| ఎ. ప్లానింగ్ & పూర్ | 1. ఎంఎన్‌రాయ్ |
| బి. ప్లాన్డ్ ఎకానమీ ఫర్ ఇండియా | 2. జయప్రకాష్ నారాయణ |
| సి. గాంధీ ప్రణాళిక | 3. బీఎస్ మిన్హాస్ |
| డి. ప్రజా ప్రణాళిక | 4. మోక్షగుండం విశ్వేశ్వరయ్య |
| ఇ. సర్వోదయ ప్రణాళిక | 5. శ్రీమన్నారాయణ అగర్వాల్ |

   1) ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5
   2) ఎ-3, బి-4, సి-5, డి-2, ఇ-1
   3) ఎ-3, బి-4, సి-5, డి-1, ఇ-2
   4) ఎ-3, బి-5, సి-4, డి-1, ఇ-2
8. **మూడో పంచవర్ష ప్రణాళికలో సరైనవి గుర్తించండి?**
   ఎ. అతి ఎక్కువ విదేశీ సహాయం పొందిన ప్రణాళిక
   బి. రెండు దేశాల్లో యుద్ధాలు జరిగిన ప్రణాళిక
   సి. బొకారో ఇనుము-ఉక్కు పరిశ్రమ ఏర్పాటు
   డి. అత్యధిక పెట్టుబడి (వ్యయం)-రవాణా, సమాచారం
   1) బి, సి, డి 2) ఎ, బి, సి
   3) ఎ, డి 4) అన్నీ సరైనవే
9. **కింది వాటిని జతపర్చండి.**

| | |
|---|---|
| ఎ. ఒకటో పంచవర్ష ప్రణాళిక | 1. పారిశ్రామీకరణ |
| బి. రెండో పంచవర్ష ప్రణాళిక | 2. స్వయం సమృద్ధి |
| సి. ఐదో పంచవర్ష ప్రణాళిక | 3. వ్యవసాయం |
| డి. మూడో పంచవర్ష ప్రణాళిక | 4. దారిద్ర్య నిర్మూలన |

   1) ఎ-3, బి-1, సి-4, డి-2
   2) ఎ-2, బి-3, సి-4, డి-1
   3) ఎ-3, బి-2, సి-4, డి-1
   4) ఎ-1, బి-2, సి-4, డి-3
10. **కింది 'వ్యక్తి-చొరవ' జతల్లో స్వాతంత్ర్యానంతరం భారత ఆర్థిక వ్యవస్థకు సంబంధించి సరిపోల్చబడిన జత ఏది?**
   ఎ. ఎంఎస్ స్వామినాథన్- హరిత విప్లవం
   బి. పీసీ మహలనోబిస్- భారత సంఖ్యాక సంస్థ
   1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు
11. **కింది పంచవర్ష ప్రణాళిక, వాటి లక్ష్య వృద్ధిరేటను జతపర్చండి?**

| | |
|---|---|
| ఎ. మూడో పంచవర్ష ప్రణాళిక | 1. 5.6 శాతం |
| బి. ఐదో పంచవర్ష ప్రణాళిక | 2. 4.4 శాతం |
| సి. ఆరో పంచవర్ష ప్రణాళిక | 3. 5.2 శాతం |
| డి. ఎనిమిదో పంచవర్ష ప్రణాళిక | 4. 5.6 శాతం |

   1) ఎ-1, బి-2, సి-3, డి-4
   2) ఎ-1, బి-2, సి-4, డి-3
   3) ఎ-1, బి-4, సి-3, డి-2
   4) ఎ-2, బి-1, సి-3, డి-4
12. **కింది వాటిని జతపర్చండి.**

| పథకం | పంచవర్ష ప్రణాళిక |
|---|---|
| ఎ. ఐసీడీఎస్ | 1. 11వ |
| బి. పీఎంఆర్‌వై | 2. 10వ |
| సి. వాంబే | 3. 9వ |
| డి. పురా | 4. 5వ |
| ఇ. ఆర్‌కేవీవై | 5. 8వ |

   1) ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5
   2) ఎ-4, బి-5, సి-3, డి-2, ఇ-1
   3) ఎ-4, బి-5, సి-1, డి-2, ఇ-3
   4) ఎ-4, బి-5, సి-2, డి-3, ఇ-1
13. **ఆరో ప్రణాళికలో సరైన అంశాలను గుర్తించండి?**
   ఎ. హిందూ వృద్ధిరేటు నమోదైన ప్రణాళిక
   బి. ఈ ప్రణాళికను రెండుసార్లు ప్రవేశ పెట్టారు
   సి. పెట్టుబడులు అత్యధికంగా శక్తి రంగానికి ఇచ్చారు
   డి. నాబార్డును ఏ ప్రణాళికలో ఏర్పాటు చేశారు
   ఇ. పనికి ఆహార పథకాన్ని ఈ ప్రణాళికలో ఏర్పాటు చేశారు
   1) ఎ, బి, డి, ఇ 2) బి, సి, డి, ఇ
   3) ఎ, బి, సి, డి 4) సి, ఇ
14. **కింది వాటిలో పంచవర్ష ప్రణాళిక ప్రాథమిక లక్ష్యాలు ఏవి?**
   ఎ. జాతీయాదాయంలో గణనీయమైన పెరుగుదల
   బి. ఉపాధి అవకాశాల భారీ విస్తరణ
   సి. ఆదాయం, సంపదలో అసమానతలను తగ్గించడం
   1) ఎ, బి 2) బి, సి
   3) ఎ, సి 4) అన్నీ సరైనవే
15. **మొదటి పంచవర్ష ప్రణాళికలో ప్రణాళికా సంఘం కింది వాటిలో ఒక లక్షణం దృష్ట్యా వెనుకబడిన దేశ నిర్వచనం. అది ఏమిటి?**
   1) అవస్థాపన సౌకర్యాలు అధికంగా అభివృద్ధి చెంది ఉండటం, పేదరికం, నిరుద్యోగిత కలిసి ఉండటం
   2) అల్ప ఎగుమతులు, అధిక దిగుమతులు కలిసి ఉండటం
   3) మానవ వనరుల అనుపయోగిత లేదా అల్ప ఉపయోగిత, శోధింపబడని సహజ వనరులు కలిసి ఉండటం
   4) పారిశ్రామిక, వ్యవసాయ రంగాలు కలిసి ఉండటం

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-4, | 2-4, | 3-1, | 4-1, |
| 5-4, | 6-3, | 7-3, | 8-4, |
| 9-1, | 10-3, | 11-1, | 12-2, |
| 13-3, | 14-4, | 15-3. | |

---

1. **స్టేట్‌మెంట్స్**
   ఎ. జాతీయాదాయాన్ని తొలిసారి అంచనా వేసిన ఆర్థికవేత్త- దాదాభాయ్ నౌరోజీ
   బి. జాతీయాదాయాన్ని తొలిసారి శాస్త్రీయ పద్ధతిలో లెక్కించిన ఆర్థికవేత్త- వీకేఆర్‌వీ రావు
   సి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జాతీయాదాయాన్ని లెక్కించింది- జాతీయాదాయ కమిటీ
   **పై వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించండి?**
   1) ఎ సరైనది, బి, సి తప్పు
   2) బి, సి సరైనవి, ఎ తప్పు
   3) ఎ, బి, సి తప్పు
   4) ఎ, బి, సి సరైనవి
2. **జాతీయాదాయ కమిటీలో సలహాదారులు ఎవరు?**
   ఎ. సైమన్ కుజునెట్స్
   బి. డ్రిక్సన్
   సి. జేఆర్ఎన్ స్టోన్
   డి. పీసీ మహలనోబిస్
   1) ఎ, బి సరైనవి, సి, డి తప్పు
   2) బి, డి సరైనవి, ఎ, సి సరికాదు
   3) ఎ, బి, సి సరైనవి, డి తప్పు
   4) అన్నీ సరైనవే
3. **కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
   ఎ. దేశంలో మొదటి బేస్ ఇయర్ (ఆధార సంవత్సరం)గా 1948-49 గుర్తింపు
   బి. దేశంలో ప్రస్తుత ఆధార సంవత్సరం 2011-12
   సి. కేంద్ర గణాంక సంస్థను (సీఎస్‌వో) 1952లో ఏర్పాటు చేశారు
   డి. ప్రస్తుతం జాతీయాదాయాన్ని లెక్కిస్తున్న సంస్థ జాతీయ గణాంక సంస్థ (ఎన్ఎస్‌వో)
   1) ఎ, బి సరైనవి, సి, డి తప్పు
   2) సి, డి సరైనవి, ఎ, బి తప్పు
   3) ఎ, బి, సి సరైనవి, డి తప్పు
   4) ఎ, బి, డి, సరైనవి, సి తప్పు
4. **జాతీయాదాయం మదింపులో లేని పరిస్థితి ఏది?**
   ఎ. ఉత్పత్తి మదింపు పద్ధతి
   బి. మెట్రిక్ మదింపు పద్ధతి
   సి. ఆదాయ మదింపు పద్ధతి
   డి. ఎగుమతి-దిగుమతి మదింపు పద్ధతి
   ఇ. వ్యయ మదింపు పద్ధతి
   1) ఎ, బి, సి 2) ఎ, సి, ఇ
   3) బి, డి 4) ఎ, బి, సి, డి, ఇ
5. **C+I+G+(X-M)-IT+SUB అనే సమీకరణం దేన్ని సూచిస్తుంది?**
   1) మార్కెట్ ధరల్లో నికర జాతీయోత్పత్తి
   2) మార్కెట్ ధరల దృష్ట్యా స్థూల దేశీయోత్పత్తి
   3) ఉత్పత్తి కారకాల దృష్ట్యా స్థూల దేశీయోత్పత్తి
   4) ఉత్పత్తి కారకాల దృష్ట్యా స్థూల జాతీయోత్పత్తి
6. **కింది వాటిలో సరైన ప్రవచనం కానిది?**
   ఎ. రాష్ట్ర ఆదాయాన్ని లెక్కించే సంస్థ డీఈఎస్
   బి. జాతీయాదాయ వృద్ధిరేటు నుంచి జనాభా వృద్ధిరేటు తీసివేస్తే తలసరి ఆదాయం వస్తుంది
   సి. ప్రదేశం దృష్ట్యా జాతీయాదాయం అంటే స్థూల దేశీయోత్పత్తి
   డి. పౌరుడి దృష్ట్యా జాతీయాదాయం అంటే స్థూల జాతీయోత్పత్తి
   1) ఎ, సి, డి 2) బి, సి, డి
   3) బి 4) ఎ, బి, సి, డి
7. **వ్యయార్హ ఆదాయం దేనికి సమానం?**
   1) వ్యష్టి ఆదాయం- ప్రత్యక్ష పన్నులు
   2) వ్యష్టి ఆదాయం- పరోక్ష పన్నులు
   3) వ్యష్టి ఆదాయం- బీమా చెల్లింపులు
   4) వ్యష్టి ఆదాయం- బదిలీ చెల్లింపులు
8. **ఒక దేశంలో స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ) కంటే దేశ జనాభా వేగంగా పెరిగితే తలసరి ఆదాయం ....?**
   1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
   3) నిలకడగా ఉంటుంది
   4) జనాభాకు స్థూల దేశీయ ఉత్పత్తికి మధ్య సంబంధం లేదు
9. **మూడు రంగాల నమూనా గల ఆర్థిక వ్యవస్థలో లేని రంగం?**
   1) వ్యాపార రంగం 2) విదేశీ రంగం
   3) గృహ రంగం 4) ప్రభుత్వ రంగం
10. **డిఫ్లేటర్‌ను దేనికి ఉపయోగిస్తారు?**
   1) వస్తువు మార్పులో సర్దుబాటుకు
   2) జీఎన్‌పీలో తగ్గుదల గణించేందుకు
   3) ధరల స్థాయిలో మార్పులు సర్దుబాటు చేసేందుకు
   4) జీఎన్‌పీలో అధిక పెరుగుదలను గణించేందుకు
11. **2023-24లో ఆర్థిక సర్వే ప్రకారం సరైనవి గుర్తించండి?**
   ఎ. స్థూల జాతీయాదాయం ప్రస్తుత ధరల్లో- రూ.2,91,04,354 కోట్లు
   బి. స్థూల జాతీయాదాయం స్థిర ధరల్లో రూ.1,71,25,892 కోట్లు
   సి. స్థూల జాతీయాదాయం ప్రస్తుత ధరలు వృద్ధిరేటు- 9.5 శాతం
   డి. స్థూల జాతీయాదాయం స్థిర ధరల వృద్ధి రేటు- 8.2 శాతం
   1) ఎ, సి 2) బి, సి, డి
   3) అన్నీ సరైనవే 4) ఏదీకాదు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-4, | 2-3, | 3-4, | 4-2, |
| 5-3, | 6-3, | 7-1, | 8-2, |
| 9-2, | 10-3, | 11-3 | |

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

